
ఆంధ్రజ్యోతికి వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఎల్బీనగర్, కొత్తపేట బీజేపీ నాయకులకు,
కార్యకర్తలకు దీపావళి శుభాకాంక్షలు.
మీ ఇంట దీపావళి.. సుఖసంతోషాల
వెలుగులు నింపాలని కోరుకుంటూ.. మీ..
నాయికోటి పవన్ కుమార్
కార్పొరేటర్, కొత్తపేట డివిజన్
శ్రీ కె. వెంకటేష్ - శ్రీలక్ష్మి
శ్రీసాయి దివ్య స్టీల్ & సిమెంట్ ట్రేడర్స్
Dealers in: TATA, TMT, VSP.RAASI, ULTRATECH, BHARATHI, KCP, CK KING & TORSTEEL, ALL BRANDS AVAILABLE
Add: H.No. 3-690/B, Kothapet Road, New Nagole, Hyd. Ph: 9246102629, 9390102629


ఆంధ్రజ్యోతికి వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ
నాయకులకు, కార్యకర్తలకు దీపావళి శుభాకాంక్షలు..
ఈ దీపావళి మీ ఇంట నిరంతరం సంతోషాల వెలుగులు నింపాలని కోరుకుంటూ..
మీ...అనంతుల సురేందర్ రెడ్డి
సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఎల్బీనగర్ నియోజకవర్గం


ఆంధ్రజ్యోతికి వార్షికోత్సవ శుభాకాంక్షలు
కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు బంధుమిత్రులకు దీపావళి శుభాకాంక్షలు
వివాహాది శుభకార్యాలకు, సంబరాలకు, వేడుకలకు చక్కటి వేదిక.
సకల హంగులతో.. ముస్తాబైన కళ్యాణ/సంబరాల శుభకార్యాల వేదిక.
అందరికీ అందుబాటులో.. ఏసీ హాల్స్ సువిశాలమైన పార్కింగ్ స్థలం కలదు.
DEVAKI CONVENTION
దేవకి కన్వెన్షన్
నాగోల - బండ్లగూడ రోడ్
బుకింగ్ కోసం సంప్రదించండి.
DEVAKI CONVENTION
Nagole


ఎల్.బి.నగర్ నియోజకవర్గ ప్రజలందరికీ
దీపావళి
శుభాకాంక్షలు
అక్షరమే ఆయుధంగా - అనుక్షణం సమాజ హితమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న
ఆంధ్రజ్యోతి దినపత్రికకు
22 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మీ .. కొప్పుల నర్సింహ్మ రెడ్డి
GHMC బి.జె.పి - డిప్యూటి ఫ్లోర్‌లీడర్ కార్పొరేటర్, మన్సూరాబాద్ -ఎల్.బి.నగర్ నియోజకవర్గం


బడంగ్‌పేట్ లోని ప్రజలకు,
బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు,
అన్ని ప్రభుత్వ విభాగాల
అధికారులకు, మీడియా మిత్రులకు
సూర్గంటి అర్జున్
బడంగ్‌పేట్ కార్పొరేషన్ బి.ఆర్.ఎస్ ఫ్లోర్ లీడర్
28వ డివిజన్ కార్పొరేటర్
దీపావళి శుభాకాంక్షలు
"ఆంధ్రజ్యోతి" వార్షికోత్సవ శుభాకాంక్షలు
పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి
1వ డివిజన్ కార్పొరేటర్, బడంగ్‌పేట్ కార్పొరేషన్
లిక్కి మమతా కృష్ణారెడ్డి
22వ డివిజన్ కార్పొరేటర్, బడంగ్‌పేట్ కార్పొరేషన్
పెద్దబావి శోభా ఆనంద్ రెడ్డి
29వ డివిజన్ కార్పొరేటర్, బడంగ్‌పేట్ కార్పొరేషన్
భీమిడి స్వప్నా జంగారెడ్డి
30వ డివిజన్ కార్పొరేటర్, బడంగ్‌పేట్ కార్పొరేషన్
గుర్రం ప్రసన్నా వెంకట్ రెడ్డి
కో-ఆప్షన్ సభ్యురాలు, బడంగ్‌పేట్ కార్పొరేషన్

వేలంపాటలో హనుమాన్ ఆలయానికి ఆదాయం రూ.1.01 కోట్లు

చంపాపేట, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ ఆలయంలో బుధవారం రంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ టి.శేఖర్ పర్యవేక్షణలో ఆలయ ఈఓ ఎస్.లావణ్య ఇటీవల వాయిదా పడిన కొబ్బరికాయలు, పూజా సామగ్రి విక్రయం కోసం తిరిగి సీల్డ్ టెండర్, బహిరంగ వేలంపాటను నిర్వహించారు. వేలంపాటలో ఐదుగురు పోటీపడగా రవి రూ.1,01,50,000 పాటపాడి టెండరును దక్కించుకున్నట్లు ఆలయ ఈఓ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది లక్ష్మీకాంతారావు, వేణుగోపాల్, రమాదేవి, ఇటీవల ఈఓలుగా పదోన్నతులు పొందిన బి.శ్రీనివాసులు, పి.శ్రీనివాసులు పాల్గొన్నారు.



హనుమాన్ ఆలయంలో పూజాసామగ్రి విక్రయం కోసం నిర్వహించిన వేలంపాటలో జిల్లా దేవాదాయ శాఖ ఏసీ టి.శేఖర్, ఈఓ ఎస్.లావణ్య



బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీల్లో జాతీయ స్థాయిలో రెండు బంగారు పతకాలు సాధించి నవంబర్‌లో రష్యాలో జరగబోయే అంతర్జాతీయ పోటీలకు భారత్ తరపున పాల్గొంటున్న కమిషనరేట్ రిటైర్డ్ అకౌంట్స్ అధికారి పెరుమాళ్ల ప్రదీప్‌ను అభినందించిన సీపీ సుధీర్‌బాబు
- హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి

రోడ్డు వెడల్పునకు సహకరించాలి

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): తీవ్రంగా నెలకొన్న ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా నాగోల్ డివిజన్ బండ్లగూడ నుంచి ఆనంద్‌నగర్ వరకు రోడ్డు వెడల్పు పనులు చేపట్టాలనుకుంటున్నామని, స్థానికులతో పాటు వ్యాపారులు సహకరిస్తేనే ఇది సాధ్యమవుతుందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కోరారు. డివిజన్ పరిధిలోని బండ్లగూడ పెట్రోల్ బంక్ నుంచి ఆనంద్‌నగర్‌లోని తాజా హోటల్ వరకు జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం చేపడుతున్న రోడ్డు వైశాల్యం మరింతగా పెంచాలంటే రోడ్డుకిరువైపులా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలతో పాటు పలు దుకాణాలు తొలగించాలన్నారు. ఈ రోడ్డు గుండా నిత్యం అధిక సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటుందని, ఇక్కడ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మిస్తే ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టొచ్చన్నారు. ప్రస్తుతం చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. అంతకుముందు బండ్లగూడ ప్రాథమిక పాఠశాలకు కేటాయించిన వివాదపు స్థలాన్ని పాఠశాల స్థల పరిరక్షణ సమితి సభ్యులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు చెరుకు ప్రశాంత్‌గౌడ్, అనంతుల రాజారెడ్డి, పార్టీ డివిజన్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి, జీహెచ్‌ఎంసీ అధికారులు దీపక్, శ్రీనివాస్, నాయకులు సతీష్‌యాదవ్, చెరుకు జంగయ్య పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

పోకిరీల భరతం పడుతున్న షీటీమ్స్

- పోలీసుల అదుపులో 15 రోజుల్లో 71 మంది పోకిరీలు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): బహిరంగ ప్రదేశాలతోపాటు ఆన్‌లైన్‌లో మహిళలను వేధిస్తున్నవారిని వదిలిపెట్టే ప్రసక్తిలేదని రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ టి ఉషావిశ్వనాథ్ అన్నారు. ఈ నెలలో గడిచిన 15 రోజుల్లో మహిళలను వేధిస్తున్న 71 మందిని షీటీమ్స్ అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. వారిలో 8 మందిపై క్రిమినల్ కేసులు, 6 పెట్టీ కేసులు నమోదు చేసి, మిగతావారికి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. మహిళతో ఫోన్‌లో అసభ్యకరంగా మాట్లాడుతూ కుమార్తెలను దూషిస్తూ మానసికంగా వేధిస్తున్న వ్యక్తిపై వనస్థలిపురం షీటీమ్స్ క్రిమినల్ కేసు నమోదు చేశారు. యువతిని వేధించడంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు గతంలో ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేశారు. ఆమె అమెరికా వెళ్లినా ఆమెను వేధిస్తుండటం, ఆమె తల్లిదండ్రులపై దాడులు చేస్తామని బెదిరిస్తున్న నిందితుడిని ఇబ్రహీంపట్నం పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. ఎదురింట్లో ఉంటున్న మహిళను అసభ్యకరమైన సైగలు చేస్తూ తొంగి చూస్తూ వేధిస్తున్న వ్యక్తిపై మల్కాజిగిరి షీటీమ్స్ అధికారులు కేసు నమోదు చేశారు. అంతేకాకుండా బస్టాండ్‌లు, మార్కెట్ తదితర బహిరంగ ప్రదేశాల్లో మహిళలను వేధిస్తున్న పోకిరీలను అదుపులోకి తీసుకొని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు.



దిల్‌సుఖ్‌నగర్‌లో నిర్వహించిన సమావేశంలో షిరిడీ సాయి భక్త ఐక్య వేదిక ప్రతినిధులు

సాయిబాబాపై దుష్ప్రచారాన్ని కలిసికట్టుగా తిప్పికొడతాం

- తెలుగు రాష్ట్రాల సాయి ఆలయాల ప్రతినిధులతో నవంబరులో సమావేశం
- షిరిడీ సాయి భక్త ఐక్యవేదిక ప్రతినిధి గుండా మల్లయ్య

దిల్‌సుఖ్‌నగర్, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): షిరిడీసాయి భక్తుల మనోభావాలను దెబ్బతీసేవిధంగా జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టి, బాబాపై నమ్మకానికి బలం చేకూర్చేందుకు తెలుగు రాష్ట్రాలలో ఉన్న అన్ని సాయి ఆలయాలను కలుపుకుని ముందుకు వెళ్లనున్నట్లు షిరిడీసాయి భక్త ఐక్యవేదిక ప్రతినిధులు గుండా మల్లయ్య, ధనుంజయలు వెల్లడించారు. భవిష్యత్తులో చేపట్టాల్సిన ప్రణాళికలు చర్చించేందుకు బుధవారం దిల్‌సుఖ్‌నగర్‌లో షిరిడీసాయి భక్త ఐక్యవేదిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల ద్వారా బాబాపై జరుగుతున్న విషప్రచారాన్ని సమర్థవంతంగా, శాస్త్రబద్ధంగా ఎదుర్కొనేందుకు ఐక్యవేదిక కృషి చేస్తుందన్నారు. ఇందుకోసం తెలుగు ప్రభుత్వాల సహకారం కూడా తీసుకునే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అవసరమైతే చట్టపరంగా కూడా చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది సాయి భక్తుల మనోభావాలను దెబ్బతీసేవిధంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని వారు ఆవేదన వెలిబుచ్చారు. నవంబర్‌లో తెలుగురాష్ట్రాల సాయిబాబా ఆలయాల ప్రతినిధులతో పెద్ద ఎత్తున సమావేశాన్ని ఏర్పాటు చేసి, తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో షిరిడీసాయి భక్త ఐక్యవేదిక ప్రతినిధులు శ్యామ్‌కుమార్, నర్సింహగుప్తా, సాయి, పోకల కృష్ణ కె.సాయిబాబా, నారాయణ, ప్రముఖ ప్రవచకులు మైనంపాటి ప్రసాద్, సాయి శ్రీనివాస్ పాల్గొన్నారు.

రేపు సైదాబాద్‌లో యాదవుల సదర్‌మేళా

సైదాబాద్ : ఉప్పరిగూడ, చావుని యాదవ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి 8గంటలకు సదర్‌మేళాను చంచల్‌గూడ చౌరస్తాలో, యాదవ మహాసభ ఆధ్వర్యంలో సైదాబాద్ ప్రధాన రహదారిపై ఘనంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. దీపావళి మరుసటి రోజు నుంచి మూడు రోజుల పాటు సదర్‌మేళా నిర్వహించే ఆనవాయితీ నిజాం కాలం నుంచి వస్తుంది. సదర్ మేళాలో యాదవులు తమ గేదెలను, దున్నపోతులను రంగు రంగుల పూలు, వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించి మేళ తాళాలతో, నృత్యాలతో ఊరేగింపు నిర్వహించనున్నారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలచే ఈ మేళాను తిలకించడానికి పాతనగర ప్రజలే కాకుండా శివారు ప్రాంతాలలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొననున్నారు. సదర్‌మేళా సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీల్లో జువెనైల్ బాలుడి ప్రతిభ

- నాలుగో స్థానంలో రూబెన్
- జాతీయ స్థాయికి ఎంపిక


రూబెన్

సైదాబాద్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీల్లో సైదాబాద్‌లోని జువెనైల్ హోంకు చెందిన బాలుడు నాలుగో స్థానంలో నిలిచి సత్తాచాటారు. స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలోని తేజస్ జూనియర్ కళాశాలలో రాష్ట్రస్థాయి అండర్-19 బాలబాలికల ఆర్చరీ పోటీలు ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు జరిగాయి. ఈ పోటీల్లో జువెనైల్ హోంకు చెందిన రూబెన్ నాలుగో స్థానంలో నిలిచారు. రాష్ట్ర స్థాయిలో నిలిచిన రూబెన్ నవంబరు 14 నుంచి 16 వరకు గుజరాత్ రాష్ట్రంలోని నడియాడ్‌లో జరుగనున్న 68వ జాతీయ స్థాయి కళాశాలల అండర్-19 ఆర్చరీ పోటీలకు ఎంపికయ్యారు. ఆర్చరీ క్రీడల్లో రూబెన్ జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని జువెనైల్ శాఖ డైరక్టర్ డాక్టర్ బేగ్ ఆకాంక్షించారు.


మెగాసిటి పబ్లిక్ స్కూల్‌లో బొమ్మల కొలువు

బొమ్మల కొలువు

హయత్‌నగర్, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): దీపావళి పండగను పురస్కరించుకుని హయత్‌నగర్‌లోని మెగాసిటి పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా బొమ్మల కొలువు నిర్వహించారు. ఈ సందర్భంగా రక రకాల బొమ్మలను కొలువులో ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు పాఠశాల డైరక్టర్ సుబ్బారెడ్డి, అసిస్టెంట్ డైరక్టర్ స్వాతి, ప్రిన్సిపాల్ వాసు, వైస్ ప్రిన్సిపాల్ స్వాతి పాల్గొన్నారు.

మధుయాష్కీపై ఎమ్మెల్యే వ్యాఖ్యలు సహించరానివి

- కాంగ్రెస్ నాయకులు


విలేకరుల సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

వనస్థలిపురం, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): విలువలతో కూడిన రాజకీయం చేసే మధుయాష్కీగౌడ్‌పై ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు సహించరానిదని జీహెచ్‌ఎంసీ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి గజ్జి భాస్కర్‌యాదవ్‌లు విమర్శించారు. జీవో నంబర్ 118పై మధుయాష్కీగౌడ్‌పై ఎమ్మెల్యే చేసిన ఆరోపణలపై బుధవారం వనస్థలిపురంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, గజ్జి భాస్కర్‌యాదవ్‌లు మాట్లాడుతూ తప్పుల తడకతో 118 జీవోను తీసుకవచ్చి కాలనీవాసులను తప్పుదోవ పట్టించారని, మచ్చలేని వ్యక్తిత్వం కలిగిన మధుయాష్కీగౌడ్‌పై అబద్ధపు ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. 2004లో మొదటిసారి ఎంపీగా గెలిచిన తర్వాత మధుయాష్కీ ఆస్తులు, 2005లో హుడా చైర్మన్‌గా, ఆ తర్వాత ఎమ్మెల్యేగా గెలిచిన మీ ఆస్తులు ఎంతో లెక్కతీద్దామా అని ప్రశ్నించారు. ఎవరు అక్రమంగా సంపాదించారో ప్రజలకు తెలుసన్నారు. రెవెన్యూ రికార్డుల్లో నిషేధిత జాబితాలో ఉన్న ఆ కాలనీల సర్వేనంబర్‌లో 22ఏను తొలగించకుండా తీసుకవచ్చిన జీవోతో సదరు కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాలనీవాసులు 118 జీవోతో తమకు అన్యాయం జరిగిందని, తమ విలువైన ఇండ్లు, ప్లాట్లకు విలువలేకుండా పోయిందని తమ ఆఫీసుకు వచ్చి బాధ చెప్పుకోవడం ద్వారానే మధుయాష్కీ స్పందించారన్నారు. ఈ సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎవరైన ఎక్కడైన పోటీ చేయవచ్చనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. డబ్బులు తీసుకుని పోస్టింగ్ ఇప్పించాల్సిన ఖర్మ మధుయాష్కీగౌడ్‌కు లేదని, మున్సిపాలిటీల్లో అధికారుల పోస్టింగ్‌ల వరకు డబ్బులు తీసుకున్న విషయం, కేటీఆర్‌ను అడ్డుపెట్టుకుని అక్రమంగా సంపాదించిన విషయం ఎల్బీనగర్‌లో అందరికీ తెలుసన్నారు. గౌరవనీయమైన పదజాలంతో, హుందా భాష వాడితే అదే మేము వాడుతామని, దిగజారి మాట్లాడితే మేము కూడా బూతులు మాట్లాడాల్సి వస్తుందని, భయపెడితే ఇక్కడ భయపడేవారు ఎవరు లేరన్నారు. మరోసారి మధుయాష్కీగౌడ్‌పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. గతంలో ప్రజలు తీసుకవచ్చిన 58, 59, 60 సర్వే నంబర్ మాదిరిగానే 118 జీవోలో ఉన్న సమస్యలను పరిష్కరించి సింగిల్ జీవో తీసుకవచ్చి కాలనీవాసుల రిజిస్ట్రేషన్ సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి పరిష్కరిస్తారని ఎవరు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వజీర్ ప్రకాశ్‌గౌడ్, సామ రమణారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కుట్ల నర్సింహయాదవ్, సదాశివుడు, డేరంగుల కృష్ణ, బుడ్డ సత్యనారాయణ, చెన్నగోని రవి, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మేయర్ పారిజాతారెడ్డి

కులగణన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- బడంగ్‌పేట్ మేయర్ పారిజాతారెడ్డి

సరూర్‌నగర్, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, ఏ వర్గానికీ అన్యాయం జరుగకుండా సర్వే ఉండాలని బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి సర్వే సిబ్బందికి సూచించారు. బడంగ్‌పేట్‌లోని ప్రజాభవన్‌లో కులగణన సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సంబంధించిన అన్ని విషయాలను సమగ్రంగా సేకరించాలని అన్నారు. కార్యక్రమంలో కమిషనర్ పి.సరస్వతి, డీఈఈ నర్సింహారాజు, టీపీఎస్ లాలప్ప, ఆర్వో వేణుగోపాల్‌రెడ్డి, ఇన్‌చార్జి మేనేజర్ నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

పాఠశాలల్లో దివ్యాంగుల చట్టం అమలుకు ప్రత్యేక చర్యలు


పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఈవీ నర్సింహారెడ్డితో సమావేశమైన ఫెడ్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ గంగారాం

చాదర్‌ఘాట్, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో దివ్యాంగుల చట్టం అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఈవీ నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం మలక్‌పేటలోని లూయిస్ బ్రెయిలీ పార్క్‌లో గల ఫెడ్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో చైర్మన్ గంగారాం, సభ్యులు నర్సింగ్‌రావు, వెంకట్‌రెడ్డి, నఖి శ్రీనివాస్, జీహెచ్‌ఎంసీ డీపీవో యుగేందర్‌రెడ్డితో ఆయన సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యాశాఖ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చేరిన దివ్యాంగులైన విద్యార్థులకు కల్పించాల్సిన సదుపాయాలపై తగిన చర్యలు తీసుకోవడం లేదని ఫెడ్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ గంగారాం విద్యాశాఖ కమిషనర్ ఈవీ నర్సింహారెడ్డికి ఫిర్యాదు చేశారు. అనేక ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఇప్పటికీ దివ్యాంగ విద్యార్థులు వెళ్లేందుకు వీలుగా ర్యాంపులు నిర్మించలేదన్నారు. దివ్యాంగుల్లో అంధులు, బధిరులు, శారీరక దివ్యాంగులున్నారని, వారి అవసరాల మేరకు వారికి అనుకూలమైన తరగతి గదులు లేవని కమిషనర్‌కు వివరించారు. దివ్యాంగులకు అనుకూలమైన టాయిలెట్లను ఇంతవరకు నిర్మించలేదన్నారు. ఇంతవరకు ఏ ఒక్క ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఇలాంటి సదుపాయాలు లేవన్నారు. దివ్యాంగుల చట్టం అమలులోకి వచ్చి సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు ఆచరణకు నోచుకోకపోవడం వల్లే దివ్యాంగుల్లో అనేక మంది విద్యకు దూరమవుతున్నారన్నారు. విద్యాశాఖాధికారుల నిర్లక్ష్యవైఖరి ఇందుకు నిదర్శనమన్నారు. దీనిపై స్పందించిన పాఠశాల విద్యాశాఖ కమిషనర్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు అనుకూలమైన సదుపాయాలను ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. వీలైనంత త్వరగా అమలులోకి తీసుకువస్తామన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన సబ్ ఇన్‌స్పెక్టర్లకు సీపీ సన్మానం

హైదరాబాద్ సిటీ : రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో పనిచేస్తూ బుధవారం ఉద్యోగ విరమణ పొందిన స్పెషల్ బ్రాంచ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం.నవీన్, కంట్రోల్ రూం సబ్ ఇన్‌స్పెక్టర్ రంగారెడ్డి, ఇబ్రహీంపట్నం సబ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణారెడ్డిలను సీపీ సుధీర్‌బాబు తన కార్యాలయంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఇన్ని రోజులు పోలీసుశాఖలో సమర్థవంతంగా క్రమశిక్షణతో పని చేసి సేవలు అందించినందుకు అభినందించారు. పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని, పెన్షన్ ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని సూచించారు. కార్యక్రమంలో డీసీపీలు పి.ఇందిర, అరవింద్‌బాబు, ఏసీపీ శ్రీధర్‌రెడ్డి, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సీహెచ్ భద్రారెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.


పాఠశాల భవిష్యత్తు విషయమై చర్చిస్తున్న ఎంఈఓ రామారావు

శిథిలావస్థలోని పాఠశాల పరిశీలన

మన్సూరాబాద్, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): శిథిలావస్థలో ఉన్న నాగోల్ డివిజన్ పరిధిలోని బండ్లగూడ ప్రాథమిక పాఠశాలను ఉప్పల్ మండల విద్యాధికారి రామారావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల పరిరక్షణకు తీసుకోవాల్సిన, చేపట్టాల్సిన నిర్ణయాలపై బండ్లగూడ ప్రాథమిక పాఠశాల స్థల పరిరక్షణ సమితి సభ్యులు, గ్రామస్థులతో చర్చించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం అన్నమ్మతో పాటు ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మోడల్ జిమ్‌లను ఏర్పాటు చేయండి: అరుణ


జడ్‌సీకి వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ అరుణ

సైదాబాద్, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): సైదాబాద్ డివిజన్ రెడ్డిబస్తీ, భూలక్ష్మినగర్ బస్తీలలో మోడల్ జిమ్‌లు ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం దక్షిణ మండలం జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ వెంకన్నకు కార్పొరేటర్ కొత్తకాపు అరుణారెడ్డి వినతిపత్రం సమర్పించారు. జోనల్ కమిషనర్ జిమ్‌ల ఏర్పాటుకు సానుకూలంగా స్పందించారని కార్పొరేటర్ తెలిపారు.

లింగోజిగూడ డివిజన్‌లో పర్యటించిన జడ్సీ, కార్పొరేటర్


గ్రీన్‌పార్క్‌కాలనీలో జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్‌కు సమస్యలు వివరిస్తున్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి

ఎల్బీనగర్ : ఎల్బీనగర్ సర్కిల్ పరిధిలోని లింగోజిగూడ డివిజన్‌లో బుధవారం జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్, స్థానిక కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్‌రెడ్డి పర్యటించారు. డివిజన్ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను కార్పొరేటర్ జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. లింగోజిగూడ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి గ్లోబల్ ఆస్పత్రి మీదుగా సీఎం రోడ్ వరకు నూతన రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. గ్రీన్‌పార్క్‌కాలనీ ప్రధాన రహదారి నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేయాలని కోరారు. డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను రాజశేఖర్‌రెడ్డి జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎల్బీనగర్ సర్కిల్ ఉపకమిషనర్ సేవా ఇస్లావత్, ఏఎంహెచ్ఓ నగేష్‌నాయక్, డీఈ కార్తీక్, ఏఈ విజయ్ కుమార్, నాయకులు ప్రవీణ్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు.


నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్వేతారెడ్డి

రూ.4.20లక్షలతో ఫుట్‌పాత్ పనులు ప్రారంభం

సైదాబాద్, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): డివిజన్‌లో పేరుకుపోయిన ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కారానికి కృషి చేస్తున్నానని ఐఎస్‌సదన్ కార్పొరేటర్ జంగం శ్వేతారెడ్డి తెలిపారు. బుధవారం పెద్దతోట భూలక్ష్మి ఆలయం వద్ద రూ.4.20లక్షలతో చేపట్టనున్న ఫుట్‌పాత్ పనులను ఆమె ప్రారంభించారు. డివిజన్ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా మాస్టర్‌ప్లాన్ రూపొందించానని వివరించారు. కార్యక్రమంలో బీజేపీ భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మోహన్‌రెడ్డి, అరవింద్, సందీప్‌సాగర్ పాల్గొన్నారు.

తాగునీటి లోప్రెషర్ సమస్యను పరిశీలించిన కొప్పుల


తాగునీటి లోప్రెషర్ సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి

మన్సూరాబాద్: డివిజన్‌లో తాగునీటి సరఫరాలో లోప్రెషర్ సమస్య తీవ్రంగా ఉందని, దీపావళి పర్వదినం నేపథ్యంలో తాగునీటి కొరత ఉంటే ప్రజావసరాలు ఎలా తీరుతాయని వాటర్‌వర్క్స్ అధికారులపై మన్సూరాబాద్ కార్పొరేటర్, జీహెచ్‌ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశా రు. డివిజన్ పరిధిలోని బెతస్థకాలనీలో తాగునీటి సరఫరా లోప్రెషర్ సమస్య నెలకొందని కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు బుధవారం కాలనీకి వెళ్లిన ఆయన సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హిందువులకు ఎంతో ప్రీతిగల దీపావళి పర్వదినం సమయంలో తాగునీటి లోప్రెషర్ సమస్య తెచ్చిపెట్టడం సరికాదని, వెంటనే తగిన చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. పృథ్వీరాజ్, ధన్‌రాజ్, వెంకటేశ్వర్లు, జనార్దన్‌రెడ్డి, విజయవేణి, కుమారి పాల్గొన్నారు.



చెత్త కుప్పలను తొలగించిన అనంతరం..

బీజేపీ నేతల నిరసన ఎఫెక్ట్.. పారిశుధ్యంపై దృష్టి సారించిన అధికారులు

సరూర్‌నగర్, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): బడంగ్‌పేట్ మునిసిపల్ కార్పొరేషన్‌లోని అనేక డివిజన్లలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైందని ఆరోపిస్తూ ఇటీవల బీజేపీ, బీజేవైఎం నేతలు చేసిన నిరసన ప్రదర్శనకు అధికారులు స్పందించారు. సదరు నిరసనపై 'ఆంధ్రజ్యోతి'లో ప్రధానంగా ప్రచురితమైన వార్తా కథనానికి స్పందించి పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్టు మునిసిపల్ కమిషనర్ సరస్వతి తెలిపారు. కాగా బీజేపీ, బీజేవైఎం నేతలు తమ దృష్టికి తీసుకువచ్చిన పారిశుధ్య సమస్యను గుర్తించి ఆయా ప్రదేశాలతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ తమ సిబ్బందితో క్లీన్ చేయించినట్టు శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వి.యాదగిరి తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని సమస్యలను ఎవరు తమ దృష్టికి తీసుకువచ్చినా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై ఆర్టీసీ డ్రైవర్లు అవగాహన కలిగిఉండాలి



మాట్లాడుతున్న ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్, పక్కన ఆర్టీసీ డిప్యూటీ ఆర్‌ఎం సుచరిత, డీఎం సమత తదితరులు

చాదర్‌ఘాట్: ట్రాఫిక్ నియమ నిబంధనలపై ఆర్టీసీ డ్రైవర్లు అవగాహన కలిగి ఉండాలని అప్పుడే ట్రాఫిక్ సమస్య పరిష్కారమవుతుందని మలక్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ అన్నారు. బుధవారం ఆర్టీసీ దిల్‌సుఖ్‌నగర్ డిపోలో జరిగిన ట్రాఫిక్ అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఆర్టీసీ డ్రైవర్లు అప్రమత్తంగా ఉండడంతో పాటు ఎట్టి పరిస్థితుల్లోను సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని సూచించారు. మద్యం సేవించి ఆర్టీసీ బస్సును నడిపేందుకు విధులకు హాజరుకావద్దని, విధి నిర్వహణలో కూడా మద్యం సేవించరాదన్నారు. ఎవరైనా డ్రైవర్ మద్యం మత్తులో డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడితే కేసు నమోదు కావడంతోపాటు క్రమశిక్షణ చర్యలు చేపడతామన్నారు. హైదరాబాద్ సిటీ రీజియన్ డిప్యూటీ ఆర్‌ఎం సుచరిత మాట్లాడుతూ డ్రైవర్లకు డిపోల వారీగా శిక్షణ కార్యక్రమాలతో పాటు ట్రాఫిక్ నివారణపై, ఇంధనం పొదుపుపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల ఇంధనం పొదుపుతోపాటు ఆదాయం పెంచడంలో చేయూత నిచ్చిన డ్రైవర్లను ప్రగతి చక్ర అవార్డులతో సత్కరించినట్లు దిల్‌సుఖ్‌నగర్ డిపో మేనేజర్ సమత తెలిపారు. డిపో అసిస్టెంట్ మేనేజర్ ఎన్.వెంకన్న, ఎంఎఫ్ వెంకటేష్, డ్రైవర్లు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలి

- బడంగ్‌పేట్ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్


కమిషనర్ సరస్వతికి పుస్తకం అందజేస్తున్న డిప్యూటీ మేయర్ శేఖర్

సరూర్‌నగర్, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): అధికారులు విధి నిర్వహణలో పారదర్శకంగా వ్యవహరిస్తేనే మంచి గుర్తింపు లభిస్తుందని బడంగ్‌పేట్ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్ అన్నారు. బడంగ్‌పేట్‌కు కొత్తగా వచ్చిన కమిషనర్ సరస్వతి బుధవారం శేఖర్‌ను ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శేఖర్ ఆమెకు 'స్టిల్‌నెస్ ఈజ్ ది కీ' అనే పుస్తకాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా పని చేయాలని, ప్రజలు ఎదుర్కొంటున్న సాధారణ సమస్యలతో పాటు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. పాఠశాలల్లో టాయ్‌లెట్స్ నిర్వహణకు నిధులు కేటాయించి, బాలికల ఆత్మ గౌరవాన్ని కాపాడాలని ఆయన కోరారు.

వాలీబాల్, కబడ్డీలో ప్రతిభ చాటిన గురుకుల విద్యార్థులు


విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు

అబ్దుల్లాపూర్‌మెట్ : మేడ్చల్ జిల్లా భోగారంలోని ఓ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్‌లో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాటసింగారంలోని మహాత్మాజ్యోతిరావు పూలే గురుకుల విద్యార్థులు సత్తా చాటారు. అండర్ 19 విభాగంలో కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో విజేతగా నిలిచారు. లాంగ్‌జంప్ విభాగంలో హరీష్, చరణ్ విజేతలుగా నిలిచారు. విజేతలను బుధవారం కళాశాలలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరెడ్డి, పీఈటీ రమేష్, వీరబాబు, ఏటీపీ మంజుల, జగన్, మల్లయ్య, అధ్యాపకులు అభినందించారు.